


డాక్టర్ మాధవికి ఫిజియో ఎక్సెలెన్స్ అవార్డు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సీన్స్ యూనివర్సిటీలోని ఫిజియోథెరపీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవికి ఫిజియో ఆక్సిడెంట్ అవార్డు దక్కింది. ఫిజియో ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, అపోలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్రంగా ఆదివారం రెండవ ప్రపంచ కాంగ్రెస్ ఫిజికల్ తెరిపి నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమెకు ఫిజియో ఎక్సలెన్సీ అవార్డులను అందజేశారు. జూన్ 16వ తేదీ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ స్విమ్స్, నెహ్రూ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కోయంబత్తూర్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్, ఇంటర్ కాలేజియేట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమెకు మేరీ మెక్ మిలియన్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

శ్రీరామ్ కాలనీలో..

తాగునీరు కలుషితం

- బోర్లు, మోటార్ల నుంచి వస్తున్న రంగునీరు
- పెరుగుతున్న కిడ్నీ బాధితులు
- పట్టించుకోని అధికారులు



కలుషిత



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ శ్రీరామ్ కాలనీ వాసులను కలుషిత నీరు కలవరపెడుతోంది. గడిచిన రెండు సంవత్సరాలుగా కాలనీకి నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన చేతి బోరు, మోటారు బోరు గుండా రంగు మారిన నీరు వస్తోంది. అదే నీరును తాగుతున్న కాలనీవాసులు కిడ్నీ సంబంధిత వ్యాధులు బారిన పడుతున్నారు. ఇప్పటికే ఆ కాలనీలో 5 మందికి పైగా కిడ్నీ బాధితులు ఉండటం గమనార్హం. శ్రీరామ్ కాలనీలో సుమారు 40 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. వీరిలో అత్యధికులు క్వారీ కార్మికులే. ఇప్పటికే చుట్టూ ఉన్న క్వారీ గుంతల కారణంగా తరచూ మలేరియా, టైఫాయిడ్, డయేరియా బారిన పడుతున్న కాలనీవాసులకు కలుషిత నీరు మరింత ప్రాణాంతకంగా మారుతోంది. రంగు మారిన నీరు తాము తాగలేకపోతున్నామనీ, రోగాల బారిన పడుతున్నామనీ, రక్షిత మంచినీటి సరఫరాను అందించాలని పలుసార్లు సర్పంచ్ కు, పంచాయతీ కార్యదర్శికి మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి శ్రీరామ్ కాలనీవాసులకు మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీటి పరీక్షలకు పంపుతాం

ఐజాక్ ప్రవీణ్, ఎంపీడీవో, తొట్టంబేడు.

శ్రీరామ్ కాలనీలో తాగునీరు కలుషితం అవుతున్నవిషయం మా దృష్టికి రాలేదు. కాలనీవాసులకు సరఫరా అవుతున్న మంచినీటిని పరీక్షలకు పంపుతాం. తక్షణమే మంచినీరు సరఫరా అయ్యేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

4న జరిగే బంద్‌ను జయప్రదం చేయండి..

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, పిడిఎస్ఓ విద్యార్థి సంఘాలు పిలుపు




ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నీట్ నెట్ పరీక్ష పేపర్ లీకేజీను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఈనెల 4వ తేదీన దేశంలో గల విద్యాసంస్థలన్నీ ఎల్‌కెజి నుంచి పీజీ వరకు బందుకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎస్‌యుఐ నేత మల్లికార్జున వేమన విజ్ఞాన కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టిఏను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు మొరపెట్టుకున్న ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఎన్‌టిఏను పునరుద్ధరించవలసిన అవసరం ఉందని చెప్పారు కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గానీ నీటి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని గానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యమని అన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యావిధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని వారు డిమాండ్ చేస్తూ ఈనెల 4వ తేదీ అల్లూరి స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. 4వ తేదీన లెఫ్ట్ విద్యార్థి సంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తిరుపతి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులు బందుకు సహకరించి బందును జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, తేజ, బాల, ఉమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

పండుగను తలపించిన పింఛన్ పంపిణీ



తిరుపతిలో..

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను లబ్ధిదారులకు రూ.4వేలు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత మూడు నెలల పెండింగ్‌తో కలిపి రూ.7వేలను లబ్ధిదారులకు అందించి ఎన్డీఏ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించుకుందని ఆయన చెప్పారు. నగరంలోని 35వ డివిజన్‌లో సోమవారం ఉదయం 6 గంటలకే పింఛను రూ.7వేలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. ఎమ్మెల్యేతో పాటు మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్రా నారాయణ పాల్గొన్నారు. అలాగే 5, 6, 7, 8, 9, 42, 43, 44, 47, 48, 49, 30, 23, 24, 39 డివిజన్లలో పింఛన్లు పంపిణీ చేశారు. 19,343 మంది లబ్దిదారులకు రూ. 10,30,16,500లు నగదు పింఛనుదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్లు ఆర్‌సి.మునికృష్ణ, నారాయణ, రేవతి, కల్పనా యాదవ్, ఉప కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్,



శ్రీకాళహస్తిలో..

డీఈ విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం సోమవారం పండుగను తలపించింది. సచివాలయ సిబ్బంది నేరుగా పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెరిగిన పింఛన్ మొత్తాన్ని అందజేయడం జరిగింది. తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దావులూరి రామానాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు దావులూరు ప్రభాకర్ నాయుడు, జగన్నాథం నాయుడు, రాజేంద్ర, అర్ధ మాల ధనంజయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చిన్న సింగమాల గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి, ఆయన తల్లి బృందమ్మ పింఛన్ పంపిణీ చేశారు. పట్టణంలోని1, 6, 17, 19, 25 వార్డుల్లో కూడా పింఛన్ పంపిణీ చేశారు.

గూడూరు టౌన్ : పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబుదే అని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో పింఛనుదారులకు ఎమ్మెల్యే పింఛన్లు అందజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు మట్టం శ్రావణి రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , మట్టం మురళి పేర్కొన్నారు.



గూడూరులో..

రామచంద్రపురం: సోమవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. అలాగే మండలంలోని రాయలచెరువు, కుప్పం బాదూరు గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు. అనుపల్లిలో మాజీ ఎంపీపీ బిందు మాధవి, తుమ్మలగుంటలో బిరుదుల భాస్కర్ రెడ్డి, దొడ్ల కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. నియోజకవర్గం టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్, నాయకులు సి.దివాకర్ రెడ్డి, బడి సుధాయాదవ్, పాల్గొన్నారు. యర్రావారిపాలెం మండలంలోని 12పంచాయతీలలో మొత్తం రూ. 4,857లు మందికి గాను రూ. 3,19,19,000లు నగదు పింఛనుదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

తిరుపతి(మంగళం): మంగళంలో పులివర్తి సుధారెడ్డి పింఛన్ల లబ్ధిదారులను శాలువాతో సన్మానించి పింఛన్లను అందించారు. మంగళం పరిధిలోని గ్రామపంచాయతీలలో సచివాలయ భవనాల వద్ద సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ అధ్యక్షులు కొల్లూరి ఈశ్వరయ్య, టిడిపి తిరుపతి రూరల్ ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు రామంజేరి మహేశ్వరి పాల్గొన్నారు. తిరుపతి నగర పరిధిలోని ముత్యాలరెడ్డిపల్లి పంచాయతీ మాజీ సర్పంచి బోయనపాటి మమత ఆధ్వర్యంలో ఎల్ఎస్ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.




రామచంద్రాపురంలో..

పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పుత్తూరు మున్సిపాలిటీ గేట్ వీధి నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పింఛన్ నగదును అందజేశారు. పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని 28 పంచాయతీల్లో టిడిపి అధ్యక్షులు ఎం.సుధాకర్ నాయుడు అధ్యక్షతన ఎంపిడిఓ త్రివిక్రమరావు, సచివాలయ సిబ్బంది పింఛనుదారులకు పింఛన్ నగదును అందజేశారు.

నాయుడుపేట: టిడిపి ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అర్హులకు పింఛన్లు అందజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు శిరసనం బేటి.విజయభాస్కర్ రెడ్డి, 786 రఫీ, జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, పాల్గొన్నారు.



నాయుడుపేటలో..

పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు, తాల్వాయిపాడు పంచాయతీలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛనుదారులకు పింఛన్లు అందజేశారు. మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య, కార్యదర్శి నాగేంద్రరెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం లబ్ధిదారులకు పింఛన్ అందించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురళి రాయలు, రుద్రయ్య, యమునమ్మ, మనోజ్ కుమార్, భాస్కర్ బాబు, హరినాథ్, వరుణ్ కుమార్, మోహన్ పాల్గొన్నారు.

4 లోపు ఖర్చుల వివరాలు సమర్పించాలి: కలెక్టర్



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చుచేసిన మొత్తాలకు తుది అకౌంట్స్ వివరాలను వ్యయ పరిశీలకులకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై తిరుపతి పార్లమెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ప్రదీప్ కుమార్, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మీను ఓలా, తిరుపతి చంద్రగిరి, శ్రీకాళహస్తి సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎక్స్పెండించర్ అబ్జర్వర్లతో కలసి కలెక్టర్ వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను జులై 4వ తేదీలోగా తప్పకుండా సమర్పించాలని తెలిపారు. ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోపు ప్రతి అభ్యర్థి తమ వ్యయవివరాల బిల్లులను అప్పగించాలన్నారు. పరిమితికి మించి ఖర్చు చేసినా, లెక్కలను సరైన సమయంలో చూపకున్నా ఆ అభ్యర్థులపై అనర్హత వేటు పడటంతోపాటు తర్వాత ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ నామినేషన్ తేదీ నుంచి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నివేదిక, ఎక్స్పెండిచర్ వివరాల బిల్లులు, ఓచర్లు, అఫిడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఎబిసి రిజిస్టర్లు ఖచ్చితంగా సరిచూసుకొని అభ్యర్థి సంతకంతో జులై 4వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు, నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలన అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ విద్యాసంస్థల్లో సీట్లు పెంచాలి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి


ప్రజాశక్తి -క్యాంపస్: టిటిడి విద్యాసంస్థల్లో విద్యార్థులు కేటాయించే సీట్లును పెంచాలని టిటిడి ఈఓ శ్యామలరావుని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవో శ్యామలరావుతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా టిటిడి విద్యాసంస్థల్లో పర్యవేక్షణ కొరబడిందని విమర్శించారు. మౌలిక వసతులు కల్పనపై దృష్టి పెట్టడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహించారని ఈవో దృష్టికి తీసుకువచ్చారు. జూనియర్ కళాశాలలో సీట్లు పెంచాలని రాయలసీమలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచిత నాణ్యమైన విద్యను అందించే విధంగా కళాశాలలో సీట్లు పెంచాలని వారు కోరారు. పేదవిద్యార్థుల కోసం విద్యాదానం తిరిగి కొనసాగించాలని విన్నవించారు. మౌలిక వసతులు, కంప్యూటర్ విద్యని విద్యాసంస్థల్లో మెరుగుపరచాలని సూచించారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శులు రాగల ఆనందగౌడ్, అనిమిని రవినాయుడు, నాయకులు పత్తిపాటి వివేక్, రంజిత్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



గూడూరులో..

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం శ్రీ పద్మావతి ఓపిడి బ్లాక్ ఆడిటోరియంలో జాతీయ వైద్యులదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం నిర్వహించడం జరుగుతుందని, సమాజానికి వైద్యులు, వైద్య నిపుణుల సేవలను గౌరవించడం, గుర్తించడం కోసం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఈసంవత్సరం థీమ్ హీలింగ్ హ్యాండ్స్, కేరింగ్ హార్ట్ అని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలో ఇండియాలో మొట్టమొదటిసారి స్విమ్స్ హాస్పిటల్ లో 2024 జనవరిలో లివర్, కిడ్నీ, హార్ట్ (ట్రిపుల్ (ట్రాన్స్‌ప్లాంటేషన్) జరిగిందని, ఈ సందర్భంగా స్విమ్స్ పనిచేస్తున్న డాక్టర్స్, నర్సస్, సిబ్బందికి శుభాకాంకలు తెలిపారు. ఈసందర్భంగా స్విమ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనభరచిన వివిధ విభాగాలకు చెందిన వైద్యులు రాజశేఖర్, రమేష్ చంద్ర, సత్యవతి, వి.వెంకటరామి రెడ్డి బిసిఎం.ప్రసాద్, వనజాక్షమ్మలను స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్‌వి.కుమార్ స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, నెఫ్రాలజి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ ఘనంగా సత్కరించారు. డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వనజాక్షమ్మ పాల్గొన్నారు.



పుత్తూరులో..

'వైద్యుల సేవలు అభినందనీయం'

గూడూరు టౌన్: వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అలాంటి వైద్యులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులైన డాక్టర్ రాజా, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ అలేయ, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ ప్రియాంకలను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ జనార్దన్ రెడ్డి పాల్గొని సత్కారం పొందుతున్న వైద్యులకు అభినందనలు తెలిపారు.

స్టెథస్కోప్ నమూనాతో వైద్యులకు శుభాకాంక్షలు

తిరుపతి(మంగళం): అంతర్జాతీయ డాక్టర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి కరకంబాడి మార్గంలోని అట్లాంటిస్ ది వరల్డ్ స్కూల్‌లో విద్యార్థులు వినూత్నంగా స్టెథస్కోప్ నమూనా రూపంలో కూర్చుని వైద్యులందరికీ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత కెఎస్.వాసు ఆరోగ్యకరమైన సమాజానికి వైద్యులు చేస్తున్న సేవలు అమూల్యమైనవి, వెలకట్టలేనివన్నారు. వృత్తిపట్ల అంకితభావం, సాటివారిపట్ల మానవత్వంతో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతారన్నారు. వైద్యుల వృత్తి నిబద్ధత గురించి విద్యార్థులకు వివరించారు. డైరెక్టర్స్ కెఆర్.అనురాధ గోపాల్, ప్రమీల కృష్ణన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళం పరిధిలోని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యాధికారిని ప్రసన్నలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జయంతి, స్రవంతిలచే వైద్య సిబ్బంది కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

జెవివి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే


రేణిగుంట: నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రేణిగుంట మండల కార్యదర్శి కుప్పస్వామి, వెంకట రమణ డాక్టర్లను నేరుగా కాలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అతిసారా వ్యాధి నివారణ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో డాక్టరు తేజస్విని హెల్త్ సూపర్వైజర్ కామరాజు, హెల్త్ ఆర్గనైజరు నాగరాజు, ఆశావర్కర్లు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అరుణ, రోజా మురళి పాల్గొన్నారు.



తిరుపతి మంగళం

దొరవారిసత్రం: సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు డాక్టర్ వి.చైతన్య, ఎం.చంద్రకళను శాలువతో సత్కరించి సన్మానించారు. పిహెచ్‌సిలో రోగులకు, ప్రజలకు వారు అందిస్తున్న సేవలకు గాను వారిని సన్మానించినట్లు గ్రామస్తులు తెలిపారు. సిహెచ్ఓ సంపూర్ణమ్మ, హెల్త్‌సూపర్వైజర్ మైథిలి, ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, రత్నయ్య, ఎంఎల్‌హెచ్‌పి స్వాతి, జ్యోతమ్మ, ఫార్మసిస్ట్ మమత పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడటంతో కీలకపాత్ర వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని విశ్రాంతి జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాజు తెలిపారు. సోమవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పుత్తూరు సమీపంలోని పరమేశ్వర మంగళం పంచాయతీలోగల అన్నా గౌరీ మెడికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ రవి రాజు, డాక్టర్ శ్రీధర్ రాజు సుభాషిని, చంద్రశేఖర్ వర్మ జయలక్ష్మి, డాక్టర్ నరసింహులును శాలువ కప్పి సత్కరించారు.



దొరవారిసత్రంలో..

ప్రజాసమస్యల పరిష్కార వేదిక


వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుంచి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కార వేదిక ద్వారా వచ్చిన 55 ఫిర్యాదులపై, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపించాలన్న ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

ఆక్రమణలు ఉపేక్షించం: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ప్రజలకి ఇబ్బంది కల్గిస్తున్న ఆక్రమణలు ఉపేక్షించమని, ప్రతిఒక్క ఆక్రమణను తొలగిస్తామని, అదేవిధంగా కాలువల్లో పూడిక తీయించే పనులు చేపడుతున్నామని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ప్రజల నుంచి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.



నీటి సరఫరాకు అంతరాయం: కమిషనర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణానికి నీరు అందించే పైపులు లీకేజ్ వల్ల ఈనెల 3, 4వ తేదీల్లో గూడూరు పట్టణానికి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణ పరిధిలోని వేములపాలెం నుండి జెండా మాను వరకు గల మంచి నీటి జిఐపిసి పైపు లైనుకు సంబంధించి పది లీకులు ఏర్పడ్డాయని తెలిపారు. జిఐపిసి పైపు లైను మరమ్మతుల్లో భాగంగా గూడూరు ఒకటవ, రెండవ పట్టణాలలో మంచి నీటి సరఫరా అందించేందుకు అంతరాయం ఏర్పడిందని, పట్టణ ప్రజలు దీన్ని గమనించి మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

టీమిండియా విజయం స్ఫూర్తిదాయకం



టీమ్ ఇండియా జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీ గాయత్రి పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : టి20 ప్రపంచ కప్‌లో టీమిండియా విజయం స్ఫూర్తి దాయకమని శ్రీ గాయత్రి పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బ్యాట్, బాలు ఆకారంలో కూర్చుని టీమిండియా జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ20 ప్రపంచ కప్ సాధించి దేశానికి కీర్తి, ప్రతిష్ఠలు తెచ్చి పెట్టారన్నారు. టీమిండియాను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకుని మరెన్నో విజయాలు దేశానికి తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు చేయండి



సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందిస్తున్న మహిళలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్ : నాగలాపురం వెస్ట్ హరిజనవాడలో తాగునీటి పైపులైనుకు మరమ్మతులు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు మండల కార్యాలయంలో సూపరింటెండెంట్ వనజకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు మురుగేసన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తాగునీటి పైపులైన్లు తుప్పు పట్టి పూర్తిగా డ్రైనేజ్ నీళ్లలో కలవడంతో ప్రజలు వింత వింత వ్యాధులతో బాధపడుతున్నారని కాలువలను కనీసం వారంలో ఒక్కరోజైనా శుభ్రం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటినా అధికారులు స్పందించి తుప్పు పట్టిన పైప్ లైన్లకు మరమ్మత్తు చేసి శుభ్రమైన తాగునీటిని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దినమణి, మీనా, ఆయమ్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా మాతమ్మ కొలుపు

ప్రజాశక్తి- దక్కిలి: మండలంలోని పాతనాపాడు అరుంధతి వాడలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న మాతమ్మ కొలుపు సోమవారంతో ఘనంగా ముగిసింది. సోమవారం తెల్లారుజామున భక్తులు అమ్మవారికి అభిషేకం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారికి నిర్వహించిన అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కొలుపు ఉత్సవం విజయవంతం చేసేందుకు సహకరించిన దాతలు, ఉత్సవ సంప్రదాయ నిర్వాహకులకు గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మన మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులుగా కొండేటి చక్రపాణి, కార్యదర్శిగా కొండేటి గోపాల్, కోశాధికారిగా పెళ్లూరు కార్తిక్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెడికల్ దుకాణదారుల సమస్యలపై పోరాడేందుకు, పరిష్కరించేందుకు కెమిస్ట్ అండ్ డ్రగ్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని నూతన కమిటీ హామీ ఇచ్చింది. ఎన్నికల పరిశీలకులుగా అమర జనార్దన్ రావు, సుబ్బు రామసుబ్రహ్మణ్యం వ్యవహరించారు.

పింఛను పెంపుతో జీవితంపై భరోసా: మాజీ ఎంపీపీ



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎన్టీఆర్ భరోసా పింఛను పెంపుతో వృద్ధులకు, వికలాంగులకు జీవితంపై భరోసా లభించిందని పుత్తూరు మాజీ ఎంపీపీ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలంలో కనకంపాళెం గ్రామంలో చాలా సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న ఎల్లంటి కుప్పయ్యకు నెలకు 15 వేల రూపాయల పింఛను ఆర్థికసాయం అందించారు. వీరికి బకాయిలతో 9 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. పుత్తూరు రూరల్ మండలంలో 3,832 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛనుకు రూ.2.55కోట్లు పెన్షను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: పెంచిన పింఛన్లు అందించడంతో పాకాల మండలంలోని ప్రజలు సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రత్యేకంగా పాకాల గ్రామపంచాయతీ, కావలివారి పల్లె పంచాయతీలో టిడిపి నాయకులు అధికారులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం పంచాయతీ సర్పంచ్ పాలకం చెంగలరాయలు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నాని చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల గ్రామ పంచాయతీ, మండల టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ పాలకం చెంగలరాయలు, వార్డు మెంబర్ జె.విజయ, పాకాల మండల సీనియర్ నాయకులు బొర్రెగాని మహేష్ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్షేమవానల సావిత్రి ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: పెంచిన పింఛన్లు పంపిణీ చేయడంతో మండల టిడిపి కన్వీనర్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు.

ఘనంగా రాగల ఆనంద గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ భవన్ ఎదుట తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ జన్మదిన సందర్భంగా మిత్రులు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిత్రులు మాట్లాడుతూ ఎస్వీయులో విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, పేద విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. యూనివర్సిటీ నుంచి విద్యార్థి నాయకుడిగా ఎదిగి టిడిపిలో క్రియాశీలకంగా చురుకైన పాత్ర పోషించిన ఆనంద్ గౌడ్‌కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ శేషాద్రి నాయుడు, హరికృష్ణ యాదవ్, పత్తిపాటివేణు, మహేష్, ఉదయ్ కుమార్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్కే నాయుడు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అశోక్, బషీర్, బీసన్న పాల్గొన్నారు.

ఇంటిపై విద్యుత్ తీగలను మార్చండి ..

ఎమ్మెల్యేకి వినతి

ప్రజాశక్తి - సత్యవేడు: తమ ఇంటిపై వెళ్లే 11 కెవి విద్యుత్ తీగలను మార్చాలని సత్యవేడు మండల పరిధిలోని మదనంబేడు గ్రామ మిట్టమీద ప్రాంతంలోని దళితులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి సోమవారం వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో మదనంబేడు గ్రామ 30 మంది దళితులకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించిందని ఆ ఇంటి స్థలాల మీదుగా వెళ్లే 11 కెవి విద్యుత్ తీగల లైన్ల స్థలాన్ని మినహాయించకుండా ఆ స్థలాన్ని కూడా ఇంటి స్థలాలకు కేటాయించారన్నారు. ఇంటి స్థలాలపై వెళ్లే 11 కెవి విద్యుత్ తీగల వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్టలేకున్నామని, ఇప్పటికే ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన వారు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే విద్యుత్ తీగలను ఆటంకం లేని చోటికి మార్చాలని కోరారు. దీనిపై సత్యవేడు సెబ్‌సాని విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని తమ వద్ద విద్యుత్ తీగలను మార్చడానికి ఎలాంటి నిధులు లేవని తెలిపారన్నారు. 3 లక్షల రూపాయలను సదరు ఇంటి స్థలాల పట్టాదారులు భరిస్తే విద్యుత్ తీగల లైన్లను మార్చి ఇస్తామని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నట్లు బాధితులు ఎమ్మెల్యే వివరించారు. మే నెల 27వ తేదీ ఆ దళిత వ్యక్తి ఇంటి స్థలాన్ని శుభ్రం చేస్తుండగా ప్రమాదానికి గురైన విషయాన్ని ఎమ్మెల్యే ముందు ఉంచారు. విద్యుత్ తీగలను మార్చడానికి అయ్యే ఖర్చు నిరుపేదలైన తాము భరించడం కష్టమని, ప్రభుత్వ వ్యయంతో 11 కెవి విద్యుత్ తీగల లైన్లను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సిఫార్సు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజల జీవనానికి ప్రమాదం కలిగించే 11 కెవి విద్యుత్ తీగలను వెంటనే ఆటంకం లేని ప్రాంతానికి మార్చి సమస్యను పరిష్కరించాలని స్థానిక విద్యుత్ శాఖ ఏఇ, జేఈతో మాట్లాడారు. దీంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా వర్సిటీ విసి ఆచార్య భారతి రాజీనామా



రాజీనామా చేసిన శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విసి భారతి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దేవూరి భారతి సోమవారం మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్ర గవర్నర్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నూతన విధి, విధానాలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని విసిలు అందరూ రాజీనామా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆచార్య భారతి వర్సిటీ విధుల నిమిత్తం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆమె తన రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ కు పంపించారు. రెండు రోజుల క్రితం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా ఉన్న ఆచార్య వంగిమళ్ల శ్రీకాంత్ రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇలాంటి నిర్ణయాలతో వర్సిటీలలో ఉన్నతాధికారులు రాజీనామా చేయడంతో ఇన్‌ఛార్జిల పాలనలో వర్సిటీ పరిపాలన గాడి తప్పుతుందని విద్యార్థి సంఘాల నేతలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యాయవ్యవస్థను సరిదిద్దేలా కొత్తచట్టాలు

- జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు



మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: భారతీయ న్యాయ వ్యవస్థను సరిదిద్దడానికి 'భారతీయ ఆలోచనలపై ఆధారపడిన న్యాయ వ్యవస్థ'ని స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకొచ్చిందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. స్థానిక ప్రకాశంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలు ప్రజలను 'వలసవాద మనస్తత్వం', దాని చిహ్నం నుంచి విముక్తి చేస్తాయని, మన మనస్సులను నిర్వీర్యం చేశాయన్నారు. ఈ చట్టాలు శిక్షపై కాకుండా న్యాయంపై దృష్టి సారిస్తాయన్నారు. 'సబ్ కే సాథ్ సమాన్ వ్యవర్' అనేది ప్రధాన థీమ్ అన్నారు. అవి అసలైన భారతీయ న్యాయ నియమావళి నిజమైన స్ఫూర్తిని వెల్లడిస్తాయని పేర్కొన్నారు. ఇవి భారత రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందించారని చట్టాలు వ్యక్తిగత భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు హామీ ఇస్తున్నాయన్నారు. మానవ హక్కుల విలువ దాని ప్రధానాంశం అన్నారు. కొత్త చట్టాల ఆత్మ న్యాయ, సమంత ఔర్ నిష్పాక్షత అని తెలిపారు. వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు డిఎస్పీలు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: డిఎస్‌పి



నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: మహిళల భద్రతకు మరిన్ని పదునైన నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని నూతన చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని గూడూరు డిఎస్‌పి సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం నూతన చట్టాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి చట్టాలు దేశంలో అమలులో ఉండడంతో కేంద్ర ప్రభుత్వం వాటి స్థానాల్లో నూతన చట్టాలను ప్రవేశపెట్టిందని, నూతన చట్టాలు జూలై 1వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు. దీంతో నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తూ పోలీస్ శాఖ అధికారులు గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా గూడూరు డీఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో వున్న చట్టాల సంఖ్య ను తగ్గించారని పలు కేసులకు సంబంధించి శిక్ష కాల పరిమితి పెంచారని తెలిపారు. నూతన చట్టాల ద్వారా నిర్ణీత కాలంలో బాధితులకు కోర్టులలో న్యాయం అందు తుందని తప్పుడు కేసులు పెట్టే వారిపై చర్య లు తీసుకునే అవకాశం నూతన చట్టం ద్వారా ఏర్పడు తుందని పేర్కొన్నారు. ప్రజలు నూతన చట్టాలపై అవగాహన కలిగి సక్రమంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి..

డిఆర్‌ఓకు సిపిఎం నాయకుల వినతి



డిఆర్‌వోకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు వెంకటేష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా డిఆర్‌ఓ పెంచుల కిషోర్‌కి సిపిఎం పుత్తూరు డివిజన్ కార్యదర్శి వెంకటేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తూరు మున్సిపాల్టీలోని జ్యోతి బస్ నగర్‌లో 2019 లో హౌసింగ్ కింద ఇళ్లు ఇచ్చారని, వాళ్లందరూ ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, వారికి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సలాపురం లెక్కదాఖలలోని సర్వే నంబర్ 10లో పశువుల మేత బీడు భూములకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఎగువగులూరు దళితవాడలోని సిమెంట్ రోడ్డు, సుడిగా రాజపురం రింగ్ రోడ్ నుంచి తడుకు ఆరు కిలోమీటర్ల వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని, విద్యుత్ సదాశివపురం ఎస్‌సి, ఎస్‌టిలకు ఇళ్ల పట్టాలిచ్చారని వారికి ఆన్‌లైన్‌లో వన్ బి సౌకర్యం కల్పించాలని, భోజనత్తం గుంట పోరంబోకు భూమిని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని, నంది మంగళం శ్మశానంలో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిఆర్‌ఓ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి నందయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: సీజనల్ వ్యాధులపై మండల వైద్యాధికారులు అవగాహన కల్పించారు. 'స్టాప్ డయేరియా' కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, మండలాధికారి త్రివిక్రమరావు, ఎంఈఓ రవీంద్రనాథ్, సిడిపిఓ, వసతి గృహాధికారి రామయ్య, మండల అధికారులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ బీసీ సంక్షేమ హాస్టల్ పిల్లలకు సీజనల్ వ్యాధులైన డయేరియా, విష జ్వరాలపై అవగాహన కల్పించారు. శరీర పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు, మల విసర్జన తరువాత, ఆహారం వడ్డించే ముందు, మట్టిలో ఆడుకున్న తర్వాత, పొలం పని చేసిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. తాజా ఆహార పదార్థాలు, వేడి ఆహారం, క్లోరినేషన్ చేసిన నీరు తీసుకోవడం ద్వారా డయేరియాను నివారించవచ్చన్నారు. పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిలవకుండా చూసుకోవడం ఫ్రైడే డ్రైడే పాటించడం, ఇంటి చుట్టూ గుంతలు లేకుండా చూసుకోవడం, దోమతెరలు వాడడం వంటి ద్వారా దోమల అభివృద్ధిని నిరోధించి, డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి, బోధకాలు వ్యాధి నుండి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. హాస్టళ్లలో, వంటశాలలో దోమలు, ఈగలు రాకుండా కిటికీలకు మెస్ వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని, ఎవరో కల్పించే ఉపాధి కోసం ఎదురు చూడకుండా సొంతంగా బేకరి వంటి వాటిని ఏర్పాటు చేసి ఉపాధి పొందటం పలువురికి ఆదర్శ నీయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రశంసించారు. చంద్రగిరి పట్టణంలో నెమ్మలగుంటపల్లి గ్రామానికి చెందిన బోడి రెడ్డి బ్రదర్స్ ఈశ్వర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి బ్రదర్స్ ఏర్పాటు చేసిన రాఘవేంద్ర బేకరిని ఆయన సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నాని కొంత డబ్బులను గల్లా పెట్టిలో వేసి బేకరీ ఐటమ్స్‌ను మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా చిన్న చిన్న పరిశ్రమలు ప్రారంభించి మరి కొంత మందికి ఉపాధి కల్పించాల న్నారు. పదార్థాలలో నాణ్యత పాటిస్తే త్వరితగతిన వ్యాపారం అభివృద్ధి చెందుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆరి లీల మోహన్ నాయుడు, ఎస్ గౌస్ బాషా, వి సుబ్రహ్మణ్యం నాయుడు, వి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలో చేరిక



బుచ్చినాయుడు కండ్రిగలో ర్యాలీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పెద్ద పాలేడు వైసి గ్రామంలో 'నేను బడికి పోతా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద పాలేరు వైసి గ్రామంలోని బడి మానేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కలసి వారిని బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కె రవీంద్రనాథ్, ఎ మునిసుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు గంగారావు, సిఆర్‌ఎంటి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: నారాయణవనం మండలం పడివేటమ్మ ఎస్‌టి కాలనీలో ఎంపీడీవో కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి బడి మానేసిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం మండల ఎంఈవో ప్రభాకర్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పడవేటమ్మ, హెడ్మాస్టర్ ఏ శివ ప్రభు, జడ్పీహెచ్ఎస్ అరణ్యం కండ్రిగ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌విఆర్ట్స్ కళాశాల సందర్శన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో 1968-71 మధ్య డిగ్రీ చేసిన పూర్వ విద్యార్థి ప్రస్తుతం అమెరికాలోని నార్త్ టెక్సాస్ యూనివర్సిటీలో బయాలజీ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య పూదూరు జగదీశ్వర్ సోమవారం ఆర్ట్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో కళాశాలలో ఎంతో నిబద్ధతగా అధ్యాపకులు చెప్పిన పాఠాలను గుర్తుంచుకొని విజయం సాధించామన్నారు. గురువులు చెప్పిన ప్రతి అంశాన్ని విద్యార్థులు సమగ్రంగా సంగ్రహించి, సబ్జెక్టుపై పట్టు సాధించడం ద్వారా దేశ, విదేశాలలో వివిధ రంగాలలో రాణించవచ్చన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అమెరికాలోని నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ బయాలజీ ప్రొఫెసర్ అయిన జగదీశ్వర్ ను కళాశాల అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఘనంగా దుశ్శాలువుతో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాలలో చదివిన ఎంతో మంది పూర్వ విద్యార్థులు దేశంలోని అత్యున్నత రంగాలలో రాణించాలని కోరారు. ముఖ్యంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత ద్వితీయ పౌరుడిగా, ఉపరాష్ట్రపతిగా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భీమన్న, కామేశ్వరరావు, కిరణ్, చంద్రబాబు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -తడ: 1860 నాటి బ్రిటీష్ చట్టాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై ప్రజలకు డిఎస్పి శ్రీనివాసుల రెడ్డి తడ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత చట్టాల ప్రకారం నేరాల నియంత్రణ కష్టంగా వుందని నేర నియంత్రణ, సైబర్ నేరాలను అరికట్టాలంటే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో త్వరితగతిన నేర నియంత్రణ చాలా తక్కువ సమయంలో సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన కొత్త చట్టాల ప్రకారం బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా ఇంటి వద్దనే జీ మెయిల్ ద్వారా ఫిర్యాదు ఇవ్వవచ్చునని చాలా వరకు ఇంటర్నెట్ ద్వారా ఫిర్యాదు లాంటి చాలా మార్పులు తీసుకొస్తున్నారని డిఎస్‌పి తెలిపారు. ఈ మార్పుల ద్వారా ఫిర్యాదు నమోదైన మూడు రోజులలో విచారించిన తర్వాత ఫిర్యాదులో నిజానిజాలు తెలుసుకుని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు బాబు, ఎస్ఐ నర్సింహారావు వీరుతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బిసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ సమన్వయకర్తగా బడి సుధాయాదవ్



బడి సుధా యాదవ్‌ను సన్మానించిన బీసీ ఉద్యోగులు

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): తిరుపతిలోని బిసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ సమన్వయకర్తగా బీసీ ఉద్యోగులు బడి సుధాయాదవ్‌ను ఎన్నుకున్నారు. సోమవారం బీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి సుధా యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.గోపాల్, బిసిఈఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్ట భాస్కర్, గౌరవాధ్యక్షులు సురేష్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకీపురం పవన్, బిసి ఉద్యోగులు బడి సుధాయాదవ్‌ను సన్మానించారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం పట్టివేత

వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: భాకరాపేట ఫారెస్ట్ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు తలకోన సౌత్ సెంట్రల్ బీట్ పరిధిలోని చింతగుంట గ్రామంలో ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కర్ణాటకకు చెందిన సైఫ్ ఉల్లా ఖాన్ అనే వ్యక్తి ఎర్రచందనం కొయ్యలను అక్రమంగా రవాణా చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో ఏడు ఎర్రచందనం కొయ్యలను పట్టుకున్నారు. వాటి బరువు సుమారు 116 కేజీలు వుంటుందని అధికారులు అంచనా వేశారు. మిగిలిన వ్యక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి తిరుపతి కోర్టుకి పంపామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ దాడిలో నెరబైలు ఎఫ్ఎస్ఓ సలావుద్దీన్, ఎఫ్‌బిఓలు ప్రదీప్ చాంద్, నిఖిల్, యాజేష్ ప్రొటెక్షన్ వాచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్ విభాగంలో మ్యాగజైన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో సోమవారం విభాగాధిపతి ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో కీప్ ఎడ్యుకేటింగ్ యువర్ సెల్ఫ్ 2024 అనే మ్యాగజైన్‌ని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఎన్. రజిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఈ మ్యాగజైన్ రూపంలో ఎన్నో వినూత్న నైపుణ్యాలను వెలికి తీసి మ్యాగజైన్ ద్వారా ప్రచురించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎల్ఐసి యూనియన్ సభ్యులు

ఘనంగా ఎల్ఐసి యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని పుత్తూరు స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. యూని యన్ అధ్యక్షులు జి వెంకటేష్ యూనియన్ జెండా ఆవిష్కరించి ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి ఎన్ లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ వారం రోజులు పాటు వివిధ రకాల కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నేడు రెండవ తేదీ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేస్తోందని, మూడో తేదీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఐదవ తేదీ సిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణా లను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సీఐటియూ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

'పెద్దిరెడ్డి ఆక్రమించిన రోడ్డును తెరిపించండి'

ప్రజాశక్తి- తిరుపతి టౌన్‌బీం

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో 18వ డివిజన్లోని మారుతీ నగర్‌లో వేసిన రోడ్లలో ప్రజలను నడవనీయకుండా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గేట్లు పెట్టి వినియోగించుకుంటున్నారని, దాన్ని ప్రజల అవసరాల కోసం గేట్లను తొలగించి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని టిడిపి నగర అధ్యక్షులు చిన్నబాబు కమిషనర్ ఆదితి సింగ్ వినతిపత్రం ఇచ్చారు. 2020 సంవత్సరంలో రూ.9.55లక్షలు, మరొకటి రూ.9.50 లక్షలతో నామినేషన్ కింద సిసి రోడ్లు వేశారని, వైసీపీ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎవరిని ఈ రోడ్డులో రానివ్వకుండా గేట్లు పెట్టారని తెలిపారు. ఈ గేట్లు తొలగించి ప్రజల సౌకర్యాల కోసం తెరిపించాలని కోరారు.

డాక్టర్ బత్తెయ్య నాయుడుకు ఘన సత్కారం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ సముద్రాల బత్తెయ్య నాయుడును డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం ఆయన ముఖ్య అనుచరుడైన నాగూరయ్య ఘనంగా సత్కరించారు. గత 42 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ నయా పైసా కూడా ఆశించని ఏకైక డాక్టర్ శ్రీకాళహస్తిలో ఎవరైనా ఉన్నారంటే అది బత్తెయ్య నాయుడేనని నాగూర్ కుటుంబ సభ్యులు కొనియాడారు. వెంకట ముని, గోపి, వీర రాఘవరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.